క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

చందంపేట : మండలంలోని పలు గ్రామాల్లోని రైతులకు సంబంధించి రైతు బంధు పొందడంలో సాంకేతికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గురువారం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాగా వారం పది రోజుల్లో రైతుల భూములకు సంబంధించిన సాంకేతిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, రైతు బంధు అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ శంకర్‌నాయక్, మకట్‌లాల్, ముఢావత్ శ్రీను, నెహ్రూనాయక్ తదితరులున్నారు.

మోహన్‌రెడ్డి మృతి బాధాకరం

చందంపేట : చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన పల్లా మోహన్‌రెడ్డి మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మోహన్‌రెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే వెంట దొండేటి మల్లారెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్ కృష్ణ, రామకృష్ణ, నాగిళ్ల మహేశ్, గన్నెబోయిన మల్లేశ్‌యాదవ్, విఠల్‌రెడ్డి, బొద్దుపల్లి కృష్ణ, శోభన్ తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

డిండి : మండల కేంద్రానికి చెందిన కొమ్ము రమేష్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి అంత్యక్రియల నిమిత్తం డిండి యువత చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దినేష్, శ్రీనివాస్‌గౌడ్, ఏటి.కృష్ణ, లింగమయ్య, జనార్దన్,శ్రీను, రమేష్, గోవర్దన్, శ్రీనువాసులు పాల్గొన్నారు.

ప్లీనరీలో రాజకీయ పాలసీని ప్రకటిస్తాం

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 15 న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్లీనరీలో బీసీ సంక్షేమ సంఘం పాలసీని ప్రకటిస్తామని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్‌ఎస్‌పీ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇస్తామని ఏ ఒక్క పార్టీ కూడా అనకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, జయమ్మ, రవి, ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, కుమ్మరికుంట్ల సుధాకర్, పాలగాని శంకర్, కిరణ్, వంశీ పాల్గొన్నారు.

మోష మృతి తీరనిలోటు

నిడమనూరు : ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ నిడమనూరు మండల ఇన్‌చార్జ్ బొర్ర మోష మృతి తీరని లోటని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ అన్నారు. మండలంలోని శాఖాపురం గ్రామానికి చెందిన బొర్ర మోష బుధవారం రాత్రి గుండెపోటుతో ఆస్పత్రిలో మృతి చెందాడు. గురువారం శాఖాపురంలోని ఆయన నివాసంలో మోష మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి భిక్షపతి, చిరంజీవి, జానకిరామయ్య చౌదరి, సోమన్న, ఆదెపు నాగార్జున మాదిగ, వెంకన్న శ్రీనివాస్ మాదిగ, చిన్నమాదిగ, ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను తీసుకోవద్దనడం విడ్డూరం

మిర్యాలగూడ : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు, ప్రభుత్వ పథకాలను తీసుకోవద్దని ఎమ్మెల్యే భాస్కర్‌రావు చెప్పడం విడ్డూరంగా ఉందని పీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్‌ఆర్ లు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన టేల్‌పాండ్ ప్రాజెక్టు నుంచే ప్రస్తుతం మిషన్ భగీరథ పథకం ద్వారా నీటిని అందిస్తున్నారన్నారు. కులాలను అవమానపరుస్తూ చాకలి మంగలి పనులు చేయవద్దని వారికి నోటికి వచ్చినట్లుగా మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, అర్జున్, బాలు, ఎల్లారెడ్డి, కృపయ్య, శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్, సిద్దునాయక్, జానకిరాంరెడ్డి, అబ్దుల్లా, పర్వేజ్‌ఖాన్, సికిందర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకురాలు లక్ష్మమ్మకు నివాళి

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామాని చెందిన సీపీఐ సీనియర్ నాయకురాలు గువ్వల లక్ష్మమ్మ (54) గురువారం రాత్రి గుండె పోటుతో మృతిచెందారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు లక్ష్మమ్మ మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎండీ సయ్యద్, సహాయ కార్యదర్శి అంజయ్య, వార్డు మెంబర్ దేవరకొండ చంద్రమౌళి, నాయకులు గోగుల యాదగిరి, వెంకటమ్మ, మల్లయ్య, షమీల, సునీత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళి

మిర్యాలగూడ : పేదలకు, బడుగు, బలహీనవర్గాలకు బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, వెంకన్న, అయోధ్య, రవి, వెంకట్‌రెడ్డి, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మాజీ ఉప ప్రధాని, భారత జాతీయ రత్న బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దైద సత్యం మాదిగ అన్నారు. గురువారం పట్టణంలోని రామచంద్రాగూడెం అద్దంకి–నార్కట్‌పల్లి ప్రధాన రహదారి పై జంక్షన్ వద్ద బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. అలాగే బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని రామచంద్రాగూడెం వద్ద గల వై జంక్షన్‌లో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర రాష్ట్ర నేత మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఉబ్బపల్లి కాశయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, రాజశేఖర్, మంద శ్రీనివాస్, సురేందర్, నాగయ్య, బీసీ నాయకులు శంకర్ గౌడ్, మురళియాదవ్, శ్రీరాములు, రాములు, సురేష్, శంకర్, నిరంజన్ తదితరులున్నారు.

హాలియా : దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు అన్నారు. గురువారం హాలియా పట్టణంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, కమిషనర్ కందిమళ్ళ వీరారెడ్డి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసా వెంకన్న జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్ వెంకటయ్య, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, కోఆప్షన్ సభ్యుడు సైదులు, నాయకులు రాంబాబు, కిరణ్, పెద్ద సైదులు, సైదులు ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య, మందా సైదులురావు గౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్త్యా సునీత, శ్యామలాదేవీ, తీగల మల్లిఖార్జున్, యాదగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు ఉన్నారు.


మిర్యాలగూడ : జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు


హాలియాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు

దేవరకొండ : డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 39వ వర్ధంతిని దేవరకొండ పట్టణంలోని డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుగుణయ్య, సుగుణయ్య, పండ్ల గోపి, గోవర్ధన్, భాస్కరాచారి, నాగయ్య, శ్రీను, వెంకులు, గెల్వయ్య పెద్దయ్య పాల్గొన్నారు.

పెద్దవూర : భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రావు వర్ధంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకుల విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు పులిమాల కృష్ణారావు, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, నాయకులు తరి బిక్షం, హరి, రామాంజిరెడ్డి, డైమాండ్ సైదులు, దేవదాసు, శంకర్ నాయక్ పాల్గొన్నారు.


మిర్యాలగూడటౌన్‌లో..


పెద్దవూరలో..


దేవరకొండ : జగ్జీవన్‌రామ్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ఓపెన్ జిమ్‌లు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో రూ.27.37లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి అధికంగా నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ జిమ్‌లతో పాటు ఆయా వార్డుల్లో పార్క్‌లను సైతం ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదాన్ని చేరువ చేస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ రహత్‌అలీ, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు జయప్రకాష్, రయిస్, నాయకులు పొన్నెబోయిన సైదులు, తౌఫిక్, చిత్రం ప్రదీప్, అశోక్, ఇలియాస్, సత్యం, పాల్గొన్నారు.


ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం


మాడుగులపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

మాడుగులపల్లి : పీఆర్టీయూతోనే విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్టీయూ మండలాధ్యక్షుడు చింతకాయల రామచంద్రు ఆధ్వర్యంలో చేపట్టిన ఆ సంఘం సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. పీఆర్టీయూ పోరాట ఫలితంగానే రాష్ట్రంలో బడులు, టీచర్లు, విద్యార్థులకు ఉపయోగకరమైన అనేక జీఓలు వచ్చాయని పేర్కొన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సీఆర్పీలు మాజీ ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణి కుమార్, ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జానారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నిరంజన్‌రెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్, నోడల్ అధికారి లక్ష్మణ్‌నాయక్, చాపల శ్రీనివాస్, వైద్యం దయాకర్, వేణుగోపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది పీఆర్‌టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఒక్కటేనని ఆసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు తెలిపారు. 2023–24 సంవత్సరపు సభ్యత్వ నమోదు వారోత్సవ కార్యక్రమం గురువారం నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్‌కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ పట్టణశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాశ్, లచ్చుమ, గౌరవాధ్యక్షులు రాజయ్య, పెద్దవూర కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు దండ వీరారెడ్డి, ప్రసన్నకుమారి, నిర్మలచవనజకుమారి, అరుణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు పీఆర్‌టీయూతోనే సాధ్యం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): సీపీఎస్ రద్దు పీఆర్‌టీయూతోనే సాధ్యమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెడ్డి కమలాకర్‌రావు అన్నారు. పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాకర్‌రావు మాట్లాడుతూ సభ్యత్వాల నమోదులో మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు మొక్క పరశురాం గౌడ్‌ను ఆయన శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొక్క పరశురాంగౌడ్, అవుల మధు, మండల అసోసియేట్ అధ్యక్షుడు కూన్‌రెడ్డి సైదిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొంగల సత్యనారాయణ, సంఘం నాయకులు మంచికంటి మధు, శివప్రసాద్, రాపోలు పరమేష్, ఆనంద్‌బాబు, ఎక్కలూరి సునిత, కవి, పార్వతమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 39మందికి మంజూరైన రూ.50లక్షల విలువైన చెక్కులు, 47మందికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆయన అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న వారికి గొప్ప వరంలాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి బాలకృష్ణ, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హన్మంతరెడ్డి, పోకల శ్రీవిద్యరాజు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు కుందూరు వీరకోటిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మైనార్టీ నాయకులు ఎండి.యూసుఫ్, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, నాయకులు బంటు శ్రీనివాస్, ఏడుకొండలు, రామకృష్ణ, రాములుగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా పట్టణంలోని సీపీఐ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సమావేశంలో జూలూరి వెంకట్రాములు, మల్లయ్య, వీరయ్యనరసింహ, దేవరాజు, వెంకటమ్మ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా కొండమల్లేపల్లిలో కార్మికులు గురువారం సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు యజ్ఞ నారాయణ , మండల అధ్యక్షుడు కోట్ల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు అందుగుల ప్రవీణ్, గుండాల వెంకటయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

త్రిపురారం : గ్రామ పంచాయతీ కార్మికులకు అమలు చేస్తున్న మల్టీపర్పస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేసి న్యాయమై డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కార్యక్రమంలో భాగంగా త్రిపురారం మండల పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీఓ కార్యాలయ ఎదుట ధర్నా ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించి సమ్మె చేస్తున్నట్లు వినతిపత్రం అందజేశారు. త్రిపురారం మండల అధ్యక్షుడు దేవోజు సురేష్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముత్తమ్మ, మేకల సైదులు, శ్రీను వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

పెద్దవూర : ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సూర్యప్రభాకర్, వెంకటయ్య, బిక్షం, పెద్దులు, శంకర్, రాజరాం తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బి. కోటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె నోటీసును ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్‌కు అందజేసి మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉపాధ్యక్షుడు కె. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆర్. రాములు, పుల్లయ్య, వి. విజయ్, కె. నరసింహ, రామలింగయ్య, కె. నరేశ్ పాల్గొన్నారు.


త్రిపురారం : సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య


దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి

మాడుగులపల్లి: పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు బుధవారం చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఏళ్లుగా పంచాయతీ కార్మికులతో వెట్టి చేయిస్తున్న ప్రభుత్వాలు వారి సంక్షేమాన్ని విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు దర్శనం సైదులు, ప్రధాన్య కార్యదర్శి శ్రీనివాస్, నరసయ్య, నాగరాజు, వెంకన్న, కృష్ణ, షమీం తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం నుంచి సమ్మె బాట పట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మెలో కార్మికులు పాల్గొని నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎల్గపల్లి నర్సయ్య, సైదులు, ఈట మారయ్య, పాషా, రీగన్, లక్ష్మీ, లింగయ్య, కరుణాకర్, యలమందాచారి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : గ్రామ పంచాయితీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు సమ్మెను చేపట్టి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సక్రునాయక్, కన్వర్‌లాల్, బంగారమ్మ, యల్లాచారి, సైదులు, విజయ, వాసు, సైదయ్య, పున్నయ్య, వెంకటేశ్వర్లు, సైదయ్య, బాలకృష్ణ, అంజమ్మ, సైదులు పాల్గొన్నారు.


వేములపల్లిలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు

చింతపల్లి : గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మద్దతు తెలిపారు. మండల కేంద్రంలో గురువారం చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, శంషొద్దీన్, పంచాయతీ కార్యదర్శులు యాదమ్మ, శ్రీశైలం, అంజయ్య, బిక్కమ్మ, నర్సమ్మ, లింగమ్మ, యాదమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు వారి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి ఆలీపాషా మాట్లాడారు. ఈ కార్యకక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, సంఘం నాయకులు వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు, నవీన్. ముత్తయ్య, మంగమ్మ, మైబామా,అచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలి


కొండమల్లేపల్లి : మొక్క నాటి నీళ్లు పోస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి


కొండమల్లేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. సాధారణ తనిఖీలో భాగంగా గురువారం కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి మాట్లాడారు. అనంతరం మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి మొక్కలు నాటారు. ఆయన వెంట ఎంపీడీఓ బాలరాజురెడ్డి, కార్యాలయ సిబ్బంది వినోద్‌రెడ్డి, ఎఫ్ఏ రబ్బాని ఉన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : రానున్న హరితహారంలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని జెడ్పీసీఈఓ ప్రేమ్‌కరణ్ అన్నారు. గురువారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశం ఏర్పాటు చేసి హరితహారంలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్మికులు జెడ్పీ సీఈఓకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కేజీబీవీ ప్రిన్సిపాల్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలంలోని అలగడపలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ మెనూ పాటించడం లేదంటూ గురువారం స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగునాయక్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పది రోజులుగా విద్యార్థినులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపించి అందుకు బాధ్యులైన ప్రిన్సిపాల్ చర్యలు తీసుకోవాలని కోరారు.

మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ


మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హాలియా : మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీలో తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మొక్కలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, కోఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జానారెడ్డి హయాంలోనే సాగర్ అభివృద్ధి

హాలియా : మాజీ మంత్రి జానారెడ్డి హయాంలోనే నాగార్జున సాగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం అనుముల మండలంలోని వీర్లగడ్డతండా, ఆంజనేయతండా, అల్వాల ఎక్స్‌రోడ్డు, పంగవానికుంట తండాలల్లో గిరిజన చైతన్య యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40ఏళ్ల కిందట నియోజకవర్గంలోని అనేక గ్రామాలు, తండాలకు రోడ్లు, విద్య, విద్యుత్, తాగునీటి సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి ఈ ప్రాంత అభివృద్ధికి జానారెడ్డి ఎంతగానో కృషి చేశారని గుర్తుచేశారు. మాజీ సర్పంచ్ పోశం శ్రీనివాస్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగేందర్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, నిడమనూరు జెడ్పీటీసీ రామేశ్వరీ, నాయకులు సుధాకర్‌రెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండునాయక్, నాయకులు సర్దార్ నాయక్, మాజీ సర్పంచ్ బాలునాయక్, ఎంపీటీసీ చంద్రకళ బాలు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


గిరిజన చైతన్య యాత్రలో మహిళలతో కుందూరు జైవీర్‌రెడ్డి

పేద విద్యార్థులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చేయూత

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఉన్నత చదువులు చదువుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చేయూతను అందిస్తుందని ఆ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. తిరుమలగిరి మండలంలోని గరకనెట్ తండాకు చెందిన పేద విద్యార్థి సఫావత్ దత్తు ఐఐటీ అడ్వాన్స్ ఆలిండియా 272వ ర్యాంక్ సాధించడంతో అతడికి గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.20వేల ఆర్థిక సాయం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ బాణావత్ కైకాబిక్షాలు, సర్పంచులు శాగం శ్రవణ్ కుమార్ రెడ్డి, పమ్మి జనార్ధన్‌రెడ్డి, హనుమంతు నాయక్, ప్రభావతి సంజీవరెడ్డి, ఎంపీటీసీ రాకేష్ నాయక్, మాజీ ఎంపీపీ వెంకటరమణ, దేశ బాలు, కిషోర్, ప్రదీప్‌రెడ్డి, ముస్తఫా, కరీం, గంగయ్య పాల్గొన్నారు.


విద్యార్థికి నగదు అందజేస్తున్న పాండురంగారెడ్డి

యువత క్రీడలపై దృష్టి సారించాలి

త్రిపురారం : గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడలపై దృష్టి సారించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో అరుణ్ యూత్, బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మొదటి బహుమతి గెలుపొందిన క్రీడాకారులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో షీల్డ్ రూ.50వేల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు మార్తి భరత్‌రెడ్డి, అనంతరెడ్డి, ప్రదీప్ రెడ్డి, చిరంజీవి, మండలి లింగయ్య, గందే అశోక్ పాల్గొన్నారు.